# దిద్దబెట్టు

-సూర్యప్రసాదరావు

ఆరోజు సెప్టెంబర్ ఎనిమిదవ తేదీ. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం. అక్షరాల ఆవశ్యకతను మానవాళికి చెప్పేరోజు. అక్షరాలు దిద్దుకుంటే జీవితాలు ఎలా తీర్చిదిద్దబడతాయో వివరించే రోజు.

ఆరోజు అందంగా అలంకరింపబడిన వేదికను కనులనిండుగా అనసూయ చూసుకుంటోంది. ఐదువందల జనాభాను మించని ఆ మారుమూల పల్లె ముంగిట్లో నిర్వహించబడుతున్న ఆ సభలో ఆసీనులైన జిల్లా యంత్రాంగాన్నంతా ఆనందంగా చూస్తోంది. సంపూర్ణ అక్షరాస్యత సాధించిన తృప్తి ఆమె కనులలో కనిపిస్తోంది.

స్టేజిమీద అధ్యక్షత వహించిన రామనాథం మాస్టారి ఉపన్యాసం నలు దిక్కులనూ పలకరించి వస్తోంది.

హైస్కూలు హెడ్‌మాస్టర్‌గా రిటైరైన మాస్టారు ప్రారంభించిన 'అక్షరధామం' స్వచ్ఛంద సంస్థ వెలిగించిన అక్షరజ్యోతిని ఆమె అందుకుని ఆ గ్రామంలో అక్షరాస్యతా యజ్ఞం ప్రారంభించిన ఫలితమే ఈ సభ.

"అక్షరాన్ని మించిన ఐశ్వర్యం లేదు. నిరక్షరాస్యతను మించిన పేదరికం ఉండదు. అక్షరం సంస్కారాన్ని నేర్పుతుంది. అక్షరం సరియైన జీవన విధానానికి దారి చూపుతుంది. అందరినీ అక్షరాల గవాక్షల వీక్షింపచేయాలని తపనపడే ఉత్సవం.. అక్షర రమ్యతను ఆవిష్కరించే అక్షరార్చకుల ఆనందోత్సవం..అక్షరదీక్షకు అంకురార్పణ చేసే.."

ఆరోజు రామనాథం మాస్టారి ఈ మాటలు వినాలని అనసూయ కర్తవ్యంగా నిర్ణయించుకుంది.

"ఈ ఊరి నిరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా చేసి సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తాను మాస్టారూ. మీ వద్ద నేర్చుకున్న విద్యకు సార్థకత కలిగిస్తాను. ఈ గ్రామస్థులకు అక్షరదానం చేస్తాను. గ్రామాన్ని అక్షరధామం చేస్తాను" నిశ్చయంగా అంది.

"అమ్మా! కరెంట్ లేని చోట... కాలినడకను తప్పితే వెళ్ళలేనిచోట.. మూర్ఖత్వం తప్పితే ఆలోచనలు లేనిచోట.. నాగరికం తెలియనిచోట ఎలా సాధిస్తావమ్మా?" రామనాథం మాస్టారు ప్రశ్నించారు.

"మీరు చేయడం లేదా మాస్టారూ! రిటైరైన తరువాత ఇక్కడే నివాసముండి ఎంతమందికి ప్రతిఫలాపేక్ష లేకుండా విద్యా దానం చేయడం లేదు. ఎంతమందికి విజ్ఞానం పంచడం లేదు. కరెంట్ లేని చోట టీవీల కాలుష్యం ఉండదు. వారి అమాయకత్వాన్ని ఆలంబన చేసుకుని నాగరికం తెలియజేస్తాను. సరియైన జీవన విధానం నేర్పుతాను. ఆ గ్రామాన్ని సంపూర్ణ అక్షరాస్యతాధామంగా చేసి మీకు గురుదక్షిణగా సమర్పించుకుంటాను" నమస్కరించి వీడ్కోలు తీసుకుంది.

★★★

మరుసటి రోజే ఆ గ్రామానికి కాపురం మార్చింది. భర్త మరో పల్లెకు టీచర్‌గా ప్రయాణమైన వెంటనే చంకలో చంటిపిల్లాడితో వీధి వీధి తిరిగింది. వయోజనుల వివరాలు సేకరించింది. రాత్రి పాఠశాలకు రమ్మని ఆహ్వానించింది.

సాయంత్రం ఆరుగంటలౌతోంది.

ఎత్తుబల్ల మీద అమర్చిన బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్‌ల, డస్టర్...రామనాథం మాస్టారు ఇచ్చిన పలకా, బలపాలు సిద్ధం చేసుకుంది.

"ఈడేనా..రాత్రి బడి సెప్పేదీ..."

అక్షరాభ్యాసం కోసం వచ్చిన వయోజనులను చూసి అనసూయ తెల్లబోయింది. చెట్టంత మగవారు, తలమీద పాగాలూ, నోట్లో చుట్టలూ, చేతుల్లో బాణాకర్రలూ, మట్టికంపుకొడుతున్న మురికిబట్టలు..

"ఏందమ్మో రాతిరి బడి సెబుతానని రమ్మంటివి కదా. ఈడేనా సెప్పేదీ..."

"రండి...రండి. అలా చాపల మీద కూర్చోండి.." ఆమె ఆహ్వానించింది.

పదిహేనుమంది మగవాళ్ళు...బుర్రమీసాల వాళ్ళు...గరుకు చెంపలవాళ్ళు...పెరిగిన గడ్డం వాళ్ళు... చెవుల పోగులవాళ్ళు... చేతులున్న బనీనుల వాళ్ళు చాపలమీద కూర్చున్నారు. కొందరు కిర్రుచెప్పులతో కూర్చున్నారు. కొందరు మట్టికాళ్లతో కూర్చున్నారు.

అనసూయ అంచనా తారుమారయింది. 'ఆడవాళ్ళు వస్తారు. మగవాళ్ళు రారు' అనుకుంది.

"ఏందమ్మో అలా సూత్తూ నిలబడతావ్. సెప్పేదేమయినా ఉందా..లేదా?" ఓ తలపాగా మాటలతో ఆమె ఈలోకంలోకి వచ్చింది.

"మీకందరికీ చదువు చెబుదామనే పిలిచాను. అక్షరాలు నేర్పుదామని రమ్మన్నాను. అందుకని అన్నలారా! చదువుకోవాలంటే ముందు అక్షరాలు నేర్చుకోవాలి"

"అన్నలారా అంటావేమిటి? ఎంచక్కా.. మా ఆడోళ్ళు పిలుత్తుంటారు.. బావో అనో, మావో అనో అందరినీ అలాగే పిలువు. అన్నా అంటే ఊర్కోం" ఓ చుట్ట వున్న నోరు అంది.

ఆదిలోనే హంసపాదు పడేసరికి అనసూయ అవాక్కయిపోయింది.

అంతలోనే తేరుకుని అంది "అలాగే ముందు అందరికీ అక్షరాలు నేర్పిస్తాను" బోర్డుమీద చాక్‌పీస్‌తో 'అ' రాసింది. అక్షరాన్ని ఎలా మొదలుపెట్టాలో...ఎలా ముగించాలో చూపించింది. అందరినీ పలకలమీద రాయమంది.

"ఏందమ్మో! నాకసలు రావడమేలేదు. నువ్వే దిద్దబెట్టు" ఓ బాణాకర్ర పలకాబలపం పట్టుకుని ఆమె ముందుకు వచ్చేసింది.

అంతే... పాలోమంటూ అందరూ ఆమెను చుట్టేశారు "నాకు దిద్దబెట్టు అంటూ".

అంతమంది ఆజానుబాహులు చుట్టుముట్టేసరికి ఆమె బేంబేలెత్తిపోయింది. అందులోనూ... చుట్టకంపు...చెమటకంపు... తలపాగాలకంపు.. మట్టికంపు... ఇన్ని కంపులు కలిసి ఆమెకు కడుపులో దేవినట్లయింది.

అంతే! కళ్ళు తిరిగి పడిపోయింది.

ఈ హఠాత్పరిణామంతో అందరూ నిశ్చేష్టులయ్యారు. క్రిందపడిన ఆమెకు ఏంచేయాలో తెలియని అయోమయంలో అందరూ అలా వంగి చూస్తూంటే...

"ఏమయింది అనసూయా? ఏమైంది?" అనసూయ భర్త రాకతో అందరూ తప్పుకుని దారి

ఇచ్చారు.

నేలపై సొమ్మసిల్లిన భార్యను గబగబా ఒళ్ళోకి తీసుకున్నాడు.

"ఎవరైనా కొంచెం మంచినీళ్ళు తెచ్చిపెట్టండి" ఒకరు సాయం చేశారు.

చల్లని నీరు ముఖంపై చల్లాడు. పై కండువాతో ముఖం అద్దాడు, నెమ్మదిగా, మృదువుగా ఆమెను కుదుపుతూ, కండువాతో వీస్తూ. అతను చేస్తున్న సేవలకు ఆమె తేరుకుంది.

"అనసూయా! అనసూయా!" ప్రేమపూర్వకమైన పిలుపునకు కళ్ళు తెరిచింది.

పూర్తిగా కళ్ళు తెరచి చూడగానే ఎదురుగా భర్త కనిపించేసరికి బావురుమంది.

"ఏమండీ!" భర్త గుండెల్లో తలదాచుకుంది.

భర్త వాతావరణాన్ని, పరిసరాలను పరిశీలించాడు.

బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్‌లూ, పలకా బలపాలు.. చాపలు..అర్థమైపోయింది.

"ఏమండీ! వాళ్ళు...వాళ్ళు... చుట్టుముట్టేసరికి..." వెక్కివెక్కి ఏడుస్తూ చుట్టూ చూసింది. బాణాకర్రలూ, తలపాగాలూ, నోట్లో చుట్టలూ ఎప్పుడో మెల్లగా జారుకున్నాయి.

"లే! అనసూయా! చల్లనినీటితో ముఖం కడుక్కో. చూడు ఎంతసేపటినుండి బాబు ఎలా పాలకోసం గుక్కపట్టి ఏడుస్తున్నాడో.."

మరుక్షణంలో ఆమె డైవర్ట్ అయిపోయింది.

అంతే! ఊయలలో నిద్రపోతున్న బాబు దగ్గరకు పరిగెత్తింది. వాడిని చూసి తేలికగా నిట్టూర్చి తడికతో కట్టిన బాత్‌రూంలోకి ప్రవేశించింది.

పదినిముషాల తర్వాత తేలికపడ్డ ముఖంతో కాఫీ పట్టుకొచ్చి భార్యతో అన్నాడు.

"అనసూయా! వయోజనులకు అక్షరాలు



నేర్పించాలని రమ్మన్నావు. అవునా!"

"అవునండీ" ఆమె తల ఊపింది.

అతను కాఫీ త్రాగుతూ "కేవలం ఆడవాళ్ళే వస్తారనుకున్నావు. కానీ అందుకు విరుద్ధంగా జరిగింది. వచ్చింది. మగవాళ్ళు చెట్టంత మగవాళ్ళు... నోట్లో చుట్టలు, మురికిదుస్తులు...రాత్రి బడి కోసం వచ్చారు...అవును కదూ.."

తాను కూడా కాఫీ త్రాగుతూ అనసూయ తల ఊపింది.

"వాళ్ళను కూర్చోబెట్టావు. పలకలూ, బలపాలూ ఇచ్చావు. అక్షరాలు బ్లాక్ బోర్డుమీద రాసి చూసి రాయమన్నావు. వాళ్ళు నిన్ను దిద్దించమన్నారు. నీ చుట్టూ మూగి అక్షరాలు దిద్దబెట్టించుకుందామనుకున్నారు.. అవునా?"

"అంతా జరిగింది జరిగినట్లు చెబుతున్నారు... అన్నట్లు మీరెప్పుడొచ్చారు?"

"నువ్వు స్పృహ తప్పి పడిపోయినప్పుడు...చుట్టూ వాళ్ళు మూగి 'ఏం చేయాలా' అని చూస్తూంటే అప్పుడు వచ్చాను" భర్త సమాధానం చెప్పాడు.

"అవునండీ! వాళ్ళు మూగిన



## సెంచరీ

'చెలికాడు మదిలో రమ్మని పిలువ...' అన్నట్టుగా నగ్మా సినిమా అనే క్రికెట్ ఆటలో సెంచరీ సాధించబోతోంది. కారణం ఏమిటో మీకూ తెలుసు. మొన్నామధ్య కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేసిన నగ్మా ఇప్పటికి ఇండస్ట్రీలో సెంచరీ పూర్తి చేసింది. 'డ్రీమ్స్' చిత్రం తన వందో చిత్రం అని ప్రకటించిన నగ్మా ఈ క్రెడిట్ అంతా ఆశిష్ చనానాకే దక్కుతుందంటోంది. 'ఈ సినిమాతో నాకల నెరవేరింది. మంచి ప్రొడక్షన్‌లో నేను కలకాలం గుర్తుంచుకునే అవకాశం కలిగింది' అంటోంది నగ్మా. సౌరవ్ నీవేమైనా కామెంట్ చేస్తావా?

తరువాత చుట్ట కంపుకూ, చెమటకంపుకూ కడుపులో దేవినట్లయింది. అంతే కళ్ళు తిరిగాయి'' అనసూయ సంఘటన వివరించింది.

"అంతేకాదు...కళ్ళు తిరిగిన సంఘటన ఇంకొకటి జరిగి ఉంటుంది. వాళ్లందరూ తమ చేతులు పుచ్చుకుని అక్షరాలు దిద్దించమని అంటారు,. అవునా...కాదా?''

"అవునండి. పరాయి మగవాడి చేయి పుచ్చుకుని ఎలా దిద్దించమంటారండీ?''


"ఏం చేయి పుచ్చుకుని దిద్దిస్తే తప్పేముంది? ఒక సిస్టర్ రోగి చేయి పట్టుకోవడం లేదా? ఒక లేడీ డాక్టర్ మగ పేషెంట్ పల్స్ చూడడం లేదా? అంత మాత్రానికే ఏమైపోతుంది? అది వృత్తిధర్మం. ఆ ధర్మనిర్వహణ నిర్వికారమైంది. నీ హృదయం నిర్మలంగా ఉన్నప్పుడు, నీ మనసు నిష్కల్మషమైనప్పుడు... వాళ్ళ చేతులు పట్టుకుని దిద్దిస్తే తప్పేముంటుంది?'' అనునయిస్తున్న విధానానికి భర్తను ఆరాధనగా చూస్తోంది.

"మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ. నువ్వు గురువుస్థానంలో ఉన్నావు. నిరక్షరాస్యులైన వారిని చేతులు పుచ్చుకుని నడిపించి అజ్ఞానాంధకారం నుండి విజ్ఞానపు వీధుల్లోకి తీసుకువెళ్ళే బాధ్యత నీది. తప్పటడుగులు వేస్తున్న పిల్లవాడిని చేయిపుచ్చుకుని నడిపించి నడక నేర్పమా? ఇదీ అంతే... చేయి పుచ్చుకుని రాయించేటప్పుడు నువ్వు వాళ్ళ తల్లివి. లే అనసూయా. మనసుకు మలినం కానీకు. అప్పుడు పసిపిల్లల్లా వాళ్ళే నీ చుట్టూ తిరుగుతారు''

మంత్రముగ్ధలా వింటున్న అనసూయకు ఒక సందేహం వచ్చింది.

"అన్నలారా! అని సంబోధిస్తుంటే వారికి ఏవగింపులా అనిపించింది. అన్న అనే పదంలో ఎంత ఆత్మీయత ఉందో...''

"అనసూయా! పల్లెలలో సాధారణంగా ఆడవారు బావా అనో, మావా అనో పిలుస్తుంటారు. అందుకే తమను కూడా అలా పిలవమని అంటారు''




''అవునండీ! వాళ్ళు అలానే పిలవమన్నారు. అన్నా అని పిలవద్దాన్నారు''

"అనసూయా! అనకూడదుగానీ ఆడవారికి అభద్రతాభావం ఎక్కువ. చిన్నప్పుడు తండ్రీ, తరువాత సోదరుడు, పెళ్ళయ్యాక భర్త.. ఆ తరువాత కుమారుడు..ఇలా ఒకరి తరువాత మరొకరు ఆసరా ఇస్తారు. పరాయి మగవానితో పవిత్రమైన అనుబంధం కోసం అన్నా అని పిలవడం ఆనవాయితీ అయిపోయింది. అందులో భాగమే చిన్నతనంలోనే పిల్లల చేత అంకుల్ అనో, మావయ్యా అని పిలిపించడం జరుగుతుంది. పెళ్ళయిన తరువాత ఓ స్త్రీ అన్నయ్యగారూ అనే పిలుపుతో బలంగా ఆత్మీయత వ్యక్తపరుస్తుంది.''

భర్త ఇస్తున్న స్త్రీ మనోవిశ్లేషణను అనసూయ చెవులప్పగించి వింటోంది.

"అటువంటి సంస్కారయుతమైన సంభాషణలు చదువు సంధ్యలు లేని నిరక్షరాస్యులకు ఎలా అలవడతాయి? వారి వరుసలు బావ, మావ అనే. అందుకనే వాళ్ళు అలా అనడంలో తప్పులేదు. అన్న అనే మాటలోని అమృతతుల్యమైన ఆదరాభిమానాల విలువ వారికి అందేలా చూడు. అప్పుడు వాళ్ళే నిన్ను అలా పిలవమంటారు. కృతనిశ్చయంతో అడుగు ముందుకు వేయి. నీ నిర్మలమైన మనస్సాక్షి నీకు శ్రీరామరక్ష. నీకు నీడగా నేనెల్లప్పుడూ ఉంటాను''

భర్త ఇచ్చిన ప్రోత్సాహానికి అనసూయకు వేయి ఏనుగుల బలం వచ్చింది.

ఆ మరునాడే మరో మారు వయోజనులందరినీ సమీకరించింది. అందరికీ పలకలూ, బలపాలూ ఇచ్చింది.

అంతకు ముందురోజే వర్షం పడడంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. చలిగా ఉంది. మొదటిరోజున వచ్చిన పదిహేనుమందీ ఆరోజు అక్షరాభ్యాసానికి వచ్చేశారు. అనసూయ ముందుగా అందరిచేతా పేర్లు చెప్పించింది.

తన పేరు చెప్పింది. తన చదువు గురించి చెప్పింది. చదువు విలువ గురించి, చదివితే కలిగే లాభాల గురించి వివరించింది. వారిలో చదువు పట్ల ఆసక్తి బీజాలు నాటింది.

బ్లాక్‌బోర్డుపై 'అ' రాసి అందరికీ ఎలా దిద్దాలో చూపించింది.

"నాకేటి తెల్దు. నా వేలు పుచ్చుకు దిద్దిత్తేనే నాను నేరుసుకుంటా..'' రామయ్య మంకు పట్టుపట్టాడు.

"నాకూ...దిద్దబెట్టవూ..''

"నాకు మరీ...''

"మరి నాకో''

ఒకరి తరువాత మరొకరుగా అందరూ లేవబోయారు.

"దయచేసి మీరెవరూ లేవకండి. నేనే అక్కడకు వస్తాను. అందరికీ అక్షరాలు దిద్దబెడతా. మీరు మీ మీ చోటుల్లోనే కూర్చోండి. నేనే వస్తున్నాను''

గాలికి ఎగిరే పైటకొంగును బొడ్డున దోపి రామయ్య వైపు దారితీసింది.

అతని ప్రక్కన మోకాళ్ళపై కూర్చుని బండబారిన అతని వ్రేళ్ళను తామరతూడుల వంటి తన వ్రేళ్లతో పట్టుకుంది. బలపాన్ని అతని వ్రేళ్ళమధ్య అమర్చి అక్షరం దిద్దబెట్టింది. త్రిమూర్తులను పసిపాపలుగా చేసి లాలించిన అనసూయ ఆమెను ఆవహించింది. అప్పుడామెకు నడివయస్సులో ఉన్న రామయ్య కనిపించలేదు. ఐదేళ్ళ బాలుడు కనిపించాడు. ఆమెకు అతని మట్టికంపు అనిపించలేదు. పొగవాసన రాలేదు. ఒకే దృష్టి. రామయ్య చేత అక్షరాలు దిద్దించాలి...అక్షరాలు దిద్దించాలి.

రెండుమూడుసార్లు అక్షరాలు దిద్దేంచేటప్పటికి అంత పెద్ద రామయ్యకు అంత చలిలో కూడా అరచేతిలో చెమటలు పోశాయి. స్నానం చేసి పరిశుభ్రంగా తయారైన ఆమెనుండి వచ్చే సుగంధం అతని దుర్వాసనను పట్టిచ్చింది.

"ఇక నేను దిద్దుకుంటానులే.." రామయ్య బాగా ఇబ్బంది ఫీలయ్యాడు.

ఆ తరువాత... ఓ భద్రయ్య, ఓ చంద్రయ్య, ఓ కామయ్య...అక్షరాలు దిద్దించుకున్నారు. క్రమంగా పదిహేనుమంది పాతికమంది అయ్యారు. పాతికమంది యాభైమంది అయ్యారు. ఆమె వారికి అక్షరాలు నేర్పింది. పదాలు నేర్పింది. లోకజ్ఞానం కలుగజేసింది.

చిన్న చిన్న లెక్కలు చేయించింది. తెలిసిన విషయాలన్నీ అర్థం అయ్యేలా వివరించింది. ఆమె వారికి తలలో నాలుక అయ్యింది. వారి జీవనసరళి మార్పునకు పునాది అయ్యింది.

"మన వయోజనులు సాధించిన విజయాలకు అధికారులు ఎలా స్పందించారు.. ఎంత స్వల్పకాలవ్యవధిలో ఎటువంటి సౌకర్యాలు కలిగించారు. అధికారులు వివరిస్తారు" రామనాథం మాష్టారి మాటలతో అనసూయ ఇహంలోకి వచ్చేసింది.

"మూడువందల యాభైమంది ఓటర్లున్న ఈ గ్రామంనుండి అంతమంది సంతకాలతో అందిన మెమోరాండం సంపూర్ణ అక్షరాస్యతను స్పష్టం చేసింది. క్షణం కూడా ఆలస్యం చేయకుండా పై అధికారులకు సౌకర్యాలు సమకూర్చుమనే వినతితో అందజేశాం" విద్యాశాఖాధికారి వివరణ ఇచ్చారు.

పాలనాధికారి ఆ విషయాన్నే వివరించారు.

"టెలికాన్ఫరెన్స్‌లో రాష్ట్రప్రభుత్వానికి మీరు సాధించిన 'సంపూర్ణ అక్షరాస్యతా ప్రగతి'ని వివరించారు. సరియైన రోడ్డులేదని, కరెంట్ లేదని, ప్రాథమిక సౌకర్యాలు కూడా లేని గ్రామమని విన్నవించారు. వెంటనే ప్రభుత్వం స్పందించింది. నిధులు మంజూరు చేసింది. 'ఎమర్జన్సీ' పద్ధతిలో పనులు నిర్వహించాలని వివిధ శాఖలను ఆదేశించింది. పనులలో అక్రమాలు జరగకుండా కార్యక్రమాల పర్యవేక్షణకు పోలీసుశాఖను ఆదేశించింది. నిధులు దుర్వినియోగం కాకుండా సకాలంలో పనులు పూర్తిచేయించగలిగామని, ఈ ఉత్సవ నిర్వహణలో భాగం పంచుకుంటున్నందుకు ఆనందంగా ఉంది" పోలీసు శాఖాధికారి తృప్తి ప్రకటించారు.

"ప్రభుత్వం చేయూత కోసం ఎదురుచూడక ఇటువంటి స్వచ్ఛందసంస్థలు మరిన్ని ఆవిర్భవిస్తే అనేక సామాజిక రుగ్మతలు మాయమవుతాయి. అందుకు రామనాథం మాస్టారిని అభినందించాలి" ప్రజాప్రతినిధులు తమ వాణి వినిపించారు.

వెంటనే రామనాథం మాస్టారు మైక్ అందుకున్నారు.

"ఇంతటి మహా యజ్ఞానికి ప్రేరణ నేనయితే...కర్త, కర్మ, క్రియ అన్నీ అనసూయే. ఆమె ఓ అధునాతన ఆత్మవిశ్వాసం గల యువతి. సంపూర్ణ అక్షరాస్యత గురుదక్షిణగా ఇస్తానన్న మాట నిలబెట్టుకుంది. ఈ సత్కారానికి ఆమే అర్హురాలు. అమ్మా అనసూయా..." నెమ్మదిగా అనసూయ స్టేజ్ ఎక్కి వేదికకు శిరసు వంచి నమస్కరించింది.

"సభకు నమస్కారం. నేను సాధించానని చెప్పుకోవడం కంటే ఈ గ్రామస్తులే సాధించారని చెప్పడం సమంజసంగా ఉంటుంది. అందుకు నలుగురు వయోజనుల్ని వేదికపైకి పిలుస్తాను... రామయ్యగారూ, భద్రయ్యగారూ, చంద్రయ్య గారూ, కామయ్యగారూ"

నలుగురూ చెట్టంత మగవాళ్ళు స్టేజ్‌పైకి వచ్చారు.

"అమ్మా! అనసూయా! మమ్మల్ని గారూ అని పిలవకమ్మా. రామయ్య బాబాయ్ అనో, భద్రయ్య చిన్నాన్న అనో, చంద్రయ్య అన్నా అనో, కామయ్య తమ్ముడూ అనో పిలిస్తేనే మాట్లాడతామమ్మా" ఆమె ముందు చేతులు జోడించి ఆప్యాయంగా అడుగుతున్న వారిని చూసి కళ్ళు చెమర్చాయి.

"అలాగే బాబాయ్! అలాగే అన్నా! అలాగే తమ్ముడూ! అలాగే పిలుస్తానులే.." ఆప్యాయంగా అంటున్న ఆమె మాటలు విని సభ తన్మయత్వం చెందింది.

కనుకొలకుల్లో నిలిచిన కన్నీటి బిందువులను, మాస్టారు కళ్ళ జోడు తీసి తుడుచుకోబోయి ఆగిపోయారు... అవి ఆనందభాష్పాలు.

★

## అప్పుడు

"నిన్న మా ఇంటి ముందు రెండు కార్లు ఢీకొన్నాయిరా" చెప్పాడు రవి.

"అప్పుడు నువ్వేం చేసావు?" అడిగాడు స్నేహితుడు ఆత్రంగా.

"వెంటనే మా తమ్ముడ్ని పిలిచాను. వాడెప్పుడూ కార్లు గుద్దుకోవడం చూడలేదుట" అన్నాడు రవి.

## నెక్లెస్

"ఏవండీ! ఈ నెక్లెస్ ఎలా వుందండీ" అని అడిగింది భార్య భర్తని.

"నా నెల జీతం పోత పోసినట్టుంది" అన్నాడు భర్త.

**–చప్పా నాగేశ్వరరావు** (పాములవలస)

## బంధువులు

భార్యాభర్తలు పోట్లాడుకుని రుసరుసలాడుతూ కూర్చున్నారు. అప్పుడే రెండు కోతులు ఇంట్లోకి చొరబడ్డాయి.

"అదిగో మీ బంధువులు వచ్చేసారు చూసుకోండి" అంది భార్య.

"అవును. నిన్ను పెళ్లాడిన తరువాత బంధుత్వం కలిసింది కదా. తప్పుతుందా" అన్నాడు భర్త.

**–సుదేవి కోకా** (యు.ఎస్.ఎ)

## దోపిడీ

"మేనేజర్‌గారూ! మీ బ్యాంక్‌లో దొంగలు ఎప్పుడు పడ్డారు?" అడిగాడు ఇనస్పెక్టర్.

"మా బ్యాంకుకు సెక్యూరిటీ సిబ్బంది కావాలని ప్రకటన ఇచ్చిన రోజు రాత్రి దొంగలు పడ్డారు సార్" చెప్పాడు మేనేజర్.

**–షేక్ అస్లాం షరీఫ్** (శాంతినగర్)

